ప్రజాశక్తి
శుక్రవారం 20 జనవరి 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

## అర్ధాంతరంగా రాయల్ హైస్కూల్ మూత

- పిల్లల భవిష్యత్‌పై తల్లిదండ్రుల ఆందోళన
- విద్యావనరుల కేంద్రం వద్ద ధర్నా

3లో

### ఎకరాకు రూ.25 వేలు..

# నష్టపరిహారమివ్వాలి

- వడ్డీ లేకుండా రుణాలు రీషెడ్యూల్ చేయాలి
- కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు డిమాండ్
- కలెక్టరేట్ వద్ద పొగాకు రైతుల ధర్నా

మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు, చుండూరి రంగారావు

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

మాండూస్ తుపాన్ కారణంగా దెబ్బతిన్న పొగాకు పంట ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు డిమాండ్ చేశారు. వడ్డీ లేకుండా రుణాలు రీషెడ్యూల్ చేయాలని కోరారు. మాండూస్ తుపాన్‌తో దెబ్బతిన్న పొగాకు రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ధర్నాకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఎక్సైజ్ డ్యూటీ, విదేశీ మారక ద్రవ్యం తెచ్చిపెడుతున్న పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోకపోవటం దుర్మార్గమన్నారు. అదానీ, అంబానీలకు లక్షల కోట్లు రద్దు చేస్తూ తుపాన్‌లో సర్వం కోల్పోయిన పొగాకు రైతుల కనీస డిమాండ్లు పరిష్కరించకపోవటం అన్యాయమన్నారు. ఎపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ▶ 2లో

### ప్రజల కోసం

# పోరాడే అభ్యర్థులనే గెలిపించాలి

- పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం

మాట్లాడుతున్న విఠపు బాలసుబ్రమణ్యం

**ప్రజాశక్తి-వెలిగండ్ల**

ప్రజల కోసం పోరాడే అభ్యర్థులనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. వెలిగండ్ల మండలం లోని మొగులూరు, కస్తూరిభా గాంధీ, వెలిగండ్ల, పిఎన్.వరం, గుడిపాటిపల్లి హైస్కూళ్లలో ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు పొక్కిరెడ్డి బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డిను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలవడానికి మండలంలో విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నూతన విద్యా విధానం కారణంగా విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు. డీఎస్సీని ప్రకటించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలోని ఉపాధ్యాయులకు ఒక బలమైన వేదిక ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవటానికి ఎమ్మెల్సీ ఓటర్‌గా ఉన్న ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని కోరారు. పిడిఎఫ్ అభ్యర్థులు ఉద్యోగ, కార్మిక, కష్టజీవుల కోసం ఎల్లప్పుడూ పాటుబడతారన్నారు. ఈ సందర్భంగా ఇమ్మడిచెరువు హైస్కూల్ ఉపాధ్యాయ బృందం విఠపు బాలసుబ్రమణ్యంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెవివి నాయకులు వి.మాలకొండారెడ్డి, సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండే బాలకష్ణ పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారమివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

పొగాకు రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ పొగాకు సాగు ద్వారా రైతులే కాకుండా కూలీలకు పనులు దొరుకుతున్నాయని, బ్యారన్‌కు 650 పనిదినాలు కలగటం ద్వారా రూ.2,60,000 పొందగలుగుతున్నారన్నారు. జిల్లాలో 16 వేలకు పైగా బ్యారన్‌ల నుంచి 430 కోట్లు కూలీలు పొందగలుగుతున్నారన్నారు. పొగాకు కంపెనీలకు వేల కోట్లు లాభాలు వస్తున్నాయని, ఇంత కీలకమైన పొగాకు రైతును ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్లకు ఊడిగం చేస్తూ రైతులను పట్టించుకోవటం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జుజ్జూరి జయంతిబాబు మాట్లాడుతూ విపత్తు నుండి కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు నిధి నుండి ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు మాట్లాడుతూ కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం వారికే అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తరువాత పూర్తిగా నష్టపోయిన పొగ చేలకు ఎకరాకు రూ.25 వేలు, పాక్షికంగా నష్టం జరిగిన చేలకు ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వడ్డీ లేకుండా రుణాలు రీషెడ్యూల్ చేయాలని, బ్యారన్‌కు వెంటనే లక్ష వడ్డీ లేని రుణం ఇవ్వాలని, ఫసల్ బీమా యోజన పథకాన్ని పొగాకు పంటకు వర్తింప చేయాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ధర్నా కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.హనుమారెడ్డి, సహాయ కార్యదర్శి వీరారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.నాంచార్లు, నాగరాజు, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు భారతి, రైతు నాయకులు వేజెండ్ల శింగయ్య, పి.యల్లమంద, కెజి మస్తాన్, కిలారి పెద్దబ్బాయి, అబ్బూరి వెంకటేశ్వర్లు, కనపర్తి సుబ్బారావు, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## ఐదు టిప్పర్లు స్వాధీనం

**ప్రజాశక్తి చీరాల**

అధికలోడుతో ఎర్రమట్టిని తరలిస్తునన ఐదు టిప్పర్లను వన్‌టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వన్‌టౌన్ సిఐ మల్లికార్జునరావు కథనం ప్రకారం... చీరాలలో బుధవారం అర్ధరాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో అధికలోడుతో వెళ్తున్న ఐదు టిప్పర్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం టిప్పర్ల డ్రైవర్లను విచారించగా బాపట్ల జాతీయ రహదారి నిర్మాణం కోసం మట్టిని తీసుకెళ్తున్నట్లుగా చెప్పారు. టిప్పర్లలో అధికలోడుతో ఉండటంతో స్వాధీనం చేసుకుని కేసును మోటారు తనిఖీ అధికారి బదలాయించినట్లు సిఐ తెలిపారు.

## బస్సుల కోసం ఎదురుచూపు

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

సంక్రాంతి సెలవులు ముగిశాయి. పాఠశాలలు తెరచుకున్నాయి. దీంతో పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు స్వగ్రామం నుంచి బయలుదేరుతున్నారు. త్రిపురాంతకం, వినుకొండ, విజయవాడ ప్రాంతాలలోని పాఠశాలలో చదువుకునే విద్యార్థులు వెళ్లేందుకు యర్రగొండపాలెం నుంచి బస్సులు అందుబాటులో లేవు. దీనితో గురువారం గంటల తరబడి బస్సుల కోసం విద్యార్థులుఎదురుచూశారు. ఎక్కువ సంఖ్యలో ఆర్‌టిసి బస్సులు హైదరాబాద్, విజయవాడ దూర ప్రాంతాలకు నడుపుతున్నారు. దీంతో దగ్గరగా ఉన్న గ్రామాలకు వెళ్లేందుకు సమయానికి బస్సులు రావడం లేదు. ఫలితంగా విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. గత్యంతరం లేక పాఠశాలలకు వెళ్లేందుకు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఆటోల్లో అష్టకష్టాలు పడుతూ పాఠశాలకు వెళ్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి అధికారులు జోక్యం చేసుకొని బస్సులను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మోపిదేవి

**ప్రజాశక్తి - నిజాంపట్నం**

గడప గడపకూలో మోపిదేవి

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలిపారు. మండల పరిధిలోని పల్లపట్ల గ్రామంలో సర్పంచి గంగుల రత్న ప్రసాద్ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణారావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సిఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోపిదేవి హరనాథ్ బాబు, జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, ఎంపిడిఓ ఎన్.నాగలక్ష్మి, తహశీల్దారు ఎం.శిరీష, నాయకుడు వాసుదేవ, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కోలాహలంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**ప్రజాశక్తి-పర్చూరు**

ఎడ్ల పోటీలను ప్రారంభిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

మండల పరిధిలోని అన్నం బొట్లవారిపాలెంలో గత 9 రోజులుగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు కోలాహలంగా జరుగుతున్నాయి. గొట్టిపాటి హనుమంతరావు మెమోరియల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న 35వ జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను నిర్వాహకులు భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. పోటీలు గురువారం నాటికి చివరిరోజుకు చేరుకున్నాయి. సీనియర్స్ విభాగం (జాక్‌పాట్)లో 7 జతల ఎడ్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు గోరంట్ల భాస్కర్‌రావు, వంకాయల పాటి వీరయ్య తెలిపారు. 25 నిమిషాల సమయంలో 22 క్వింటాళ్ల బండను ఎక్కువ దూరం లాగిన ఎడ్ల జతను విజేతగా ప్రకటించనున్నట్లు వారు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 1,00,116, రెండో బహుమతిగా రూ.70,116, మూడో బహుమతిగా రూ. 35,116, నాలుగో బహుమతిగా రూ. 20,116, ఐదో బహుమతిగా రూ. 11,116 అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలుత ఎడ్ల పోటీలను వైసిపి పర్చూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమూర్తి ప్రారంభించారు. చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్, పల్నాడు జిల్లా వైసిపి పరిశీలకులు గొట్టిపాటి భరత్, బాచిన చెంచు గరటయ్య, తోకల కృష్ణమోహన్ తదితరులు ఎడ్ల యజమానులను సత్కరించారు. అదేవిధంగా గోరంట్ల రత్తయ్య చౌదరి ప్రాంగణంలో నిర్వహిస్తున్న జూనియర్ ఎడ్ల విభాగంలో 10 జతల ఎడ్లు పాల్గొన్నాయి. తెలంగాణ, కర్నూలు, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల నుంచి ఎడ్ల జతలు పోటీల్లో పాల్గొన్నాయి.

### డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పొదిలి గ్రామం సాయిబాలాజీనగర్‌కు చెందిన పోతకమూరి రామకృష్ణయ్య తండ్రి లక్ష్మీనారాయణ కు చెందిన డాక్యుమెంట్ నెంబర్ 11012/2018 గల డాక్యుమెంట్ పోయిన తేదీ 05.01.2023 న ఒంగోలు బస్ డిపో ఆవరణ లో డాక్యుమెంట్ ఉన్న కవర్ పోయింది దొరికిన వారు ఈ కింది సెల్ నెంబర్ గాని చిరునామా గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాము

ఇట్లు
**పోతకమూరి రామకృష్ణయ్య**
తండ్రి లక్ష్మీనారాయణ
సాయి బాలాజీ నగర్
పొదిలిటౌన్, ప్రకాశం జిల్లా
Cell: 9642850384

### రిజిష్ట్రేషన్ పేపర్లు పోయినవి

మా పొలానికి చెందిన రిజిష్ట్రేషన్ పేపర్లను జిరాక్స్ తీయించేందుకు మా గ్రామం నుండి, ముప్పవరం సైకిల్ పై వెళుతుండగా, పేపర్లు మార్గ మధ్యలో ఎక్కడో జారిపోయినవి. ఎంత వెతికినా కనిపించలేదు. డాక్యుమెంట్ నెంబరు 1855/2000. సర్వే నెంబరు 153/2 లో 0.30 సెంట్లు, సర్వే నెంబరు 153/4 లో 0.33 సెంట్లు, మొత్తం 0.63 సెంట్లు. ఈ దాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

**సరికొండ వెంకటేశ్వరరాజు.**
తండ్రి. అప్పలరాజు.
బైటమంజులూరు (గ్రామం).
జె.పంగులూరు(మండలం), బాపట్ల (జిల్లా)
సెల్.9440903888.

మాట్లాడుతున్న ఎపి చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

# పిల్లలు బడిలో ఉండాలి

## ఎపి చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

**ప్రజాశక్తి - పంగులూరు**

పిల్లలు బడిలో ఉండి చదువుకోవాలని, పెద్దలు పనిచేసి డబ్బు సంపాదించాలని ఆంధ్రప్రదేశ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. చైల్డ్ లేబర్ విధానాన్ని అరికట్టడానికి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు అంగన్‌వాడీలు, సిఆర్‌పిలు బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులను ఒప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ కష్టకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుమ్మా శ్రీనివాసరావు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE VIIIth ADDL. DISTRICT JUDGE COURT, ONGOLE**

EPNo.324/2017 ARC No.882/2014

M/s Shriram City Union Finance Ltd., Addanki, Rep. by its Divisional Executive/ GPA Holder ... DHR

VS

Valeti Srinivasa Rao and others ......JDR

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు నందు తేది.06-02-2023 న ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయుదురు. కావున స్థిరాస్థిని వేలంతో పాల్గొని పాడుకొనదలచిన వారు పై కోర్టు నందు 06-02-2023న హాజరై పాడుకొనవచ్చును.

స్థిరాస్థి షెడ్యూలు

**Item No.1:** Prakasam District, Markapuram Registration District, Addanki Sub District, Addanki Grama Panchayathi area, North Addanki Gramam Survey No.934/1B1, Near D.No.8-169, Plot No.2 East to West 371/2 feet, North to South 48 Feet or 200 Sq.yards or 168 Sq.meters bounded by : **East :** 20 feets width Bazar left by Vendor, **West :** Plot No.3, **North:** Plot No.5, **South :** Plot No.B sold to Srinivasa Rao.

**DHR Value - Rs.3,00,000/-**
**Ameena Value - Rs.7,00,000/-**

**Item No.2:** Prakasam District, Markapuram Registration District, Addanki Sub District, Addanki Grama Panchayathi area, North Addanki Gramam Survey No.934/1B1, Near D.No.8/169, Plot No.B East 23 feet, West : 19.9 feet, North : 48 feet, South : 48.3 feet or 114 Sq. yards or 95.76 Sq.meters bounded by : **East :** 20 feets width Bazar left by Vendor, **West :** Plot No.A, **North:** Plot No.2, **South :** Donka.

**DHR Value - Rs.5,00,000/-**
**Ameena Value - Rs.5,00,000/-**
వేలం వాయిదా తేది : **06-02-2023**
**Further hearing : 13-02-2023.**

**దండూరి వెంకటేశ్వర్లు**, అడ్వకేట్, ఒంగోలు

## ఉపాధి పనులపై సమీక్ష

**సంతమాగులూరు :** గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని అద్దంకి ఏపీడీ రాజేష్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సాంబశివరావు, ఎపిఒ బాలకృష్ణ నాయక్, టిఎలు తదితరులు పాల్గొన్నారు.

### డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ డివిజన్ ఒంగోలు టౌన్ లాయర్ పేట ఎనిమిదో లైను ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర నివాసం నల్లూరి వెంకటేశ్వర్లు గారి కుమారుడు నల్లూరి రాజారావుకు చెందిన డాక్యుమెంట్ నెంబర్11006/2018 పోయిన తేదీ7.01.2023 న ఒంగోలు బస్టాండ్ ఆవరణలో డాక్యుమెంట్ ఉన్న కవరు పోయినది దొరికినవారు సెల్ నెంబర్ గాని ఈ క్రింది అడ్రస్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాము

ఇట్లు
**నల్లూరి రాజారావు**
తండ్రి వెంకటేశ్వర్లు
లాయర్ పేట 8వ లైను దగ్గర
ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర ఒంగోలు
Cell: 7799779588

### రిజిష్ట్రేషన్ పేపర్లు పోయినవి

మా పొలానికి చెందిన రిజిష్ట్రేషన్ పేపర్లను జిరాక్స్ తీయించేందుకు మా గ్రామం నుండి, ముప్పవరం మోటార్ సైకిల్ పై వెళుతుండగా, పేపర్లు మార్గమధ్యలో ఎక్కడో జారిపోయినవి. ఎంత వెతికినా కనిపించలేదు. డాక్యుమెంట్ నెంబరు 1457/1986. సర్వే నెంబరు 153/2 లో 0.30 సెంట్లు, సర్వే నెంబరు 153/4 లో 0.33 సెంట్లు, మొత్తం 0.63 సెంట్లు. ఈ దాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయ వలసిందిగా కోరుతున్నాము.

**దేవరకొండ కోటేశ్వరరావు**
తండ్రి. మహంకాళి
బైటమంజులూరు (గ్రామం).
జె.పంగులూరు(మండలం), బాపట్ల (జిల్లా)
సెల్.9704566268.

**పత్రికా ప్రకటన**

**మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు**

**ఇ.పి.123/1016**

ఇన్

**ఓ.యస్.నెం.991/2015**

రావూరి పద్మావతి ....డిక్రీ హెల్డర్

వర్సెస్

పరిటాల వెంకటేశ్వర్లు తండ్రి కృష్ణయ్య ......జడ్జిమెంట్ డెటార్

వేలం కావలసిన జడ్జిమెంట్ డెటార్ తాలూకు స్థిరాస్థి తాలూకు స్థిరాస్థి వివరణ -ప్రకాశం జిల్లా - ఒంగోలు రిజిస్ట్రేషన్ - ఒంగోలు సబ్ రిజిష్టర్ ఇలాకా - టంగుటూరు మండలం - వల్లూరు గ్రామ సర్వే నెం.527/2 రులో య. 0-90 సెంట్లు వ్యవసాయ భూమి

**తూర్పు :** ఏలూరు సుధాకర్ గారి ఆస్తి.
**దక్షిణం :** మొలకలపల్లి అంజయ్య గారి ఆస్తి
**పడమర :** పరిటాల వెంకయ్య గారి ఆస్తి
**ఉత్తరం :** తుళ్ళూరి మోహనరావు గారి ఆస్తి పై హద్దులలోని య. 0-90 సెంట్లు వ్యవసాయ భూమిని

డిక్రీ హెూల్డర్ విలువ : రూ.5,00,000/-లు
అమీనా విలువ రూ. 15,00,000/- లు
మార్కెట్ విలువ:రూ.9,00,000/- లు
(తేది : 21-04-2011న జడ్జిమెంట్ డెటార్ వల్లూరు గ్రామ పి.ఎ.సి.యస్ లో రూ.3,60,000/- లకు పెట్టిన తాకట్టు అసలు, వడ్డీనకు లోబడి)
వేలం వాయిదా తేదీ :06-02-2023
ఫర్దర్ హియరింగ్ తేది : 13-02-2023.

**(కోర్టు వారి ఆదేశాల మేరకు జారీ చేయడమైనది)**

**ఒంగోలు**
**తేది:19-01-2023**

ఇట్లు
**కరేటి శ్రీనివాసులు,**
**పాలవెల్లి సంజీవరెడ్డి**
**ముప్పరాజు నాగేశ్వరరావు**
డి. హెచ్.ఆర్. తరపు న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : కలెక్టర్

**ప్రజాశక్తి -బాపట్ల జిల్లా**

జిల్లాలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి వైద్య చికిత్స అందించడటానికి బాపట్ల ఏరియా ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని స్పందన సమావేశ హాల్‌లో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై భద్రత చర్యలు తీసుకుని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రాష్ట్ర రహదారి జంపని వద్ద రూ.37లక్షలతో బ్లాక్ స్పాట్ వద్ద అభివద్ధి పనులకు అంచనాలు ఆమోదించి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. తెనాలి-వెల్లటూరు వద్ద రూ.2.5 లక్షలు, చీరాల ఆర్‌ఒబి వద్ద రూ.18 లక్షలు,అద్దంకి వద్ద రూ.85 వేలతో అభివద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నటు తెలిపారు. కడవకుదురు వద్ద ఆర్‌ఒబిపై అత్యవసర పనులు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. బాపట్ల పట్టణంలోని ముఖ్య కూడళ్ళను వెడల్పు చేసి సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ రహదారుల పై భద్రతా చర్యలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ పాల్గొన్నారు..

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

# ప్రజా విప్లవకారుడు వేమన

**ప్రజాశక్తి-బాపట్ల రూరల్**

ప్రజా విప్లవకారుడు వేగి వేమన అని పలువురు కీర్తించారు. బాపట్ల సాహితీ భారతి,ధతి సాహితీ సాంస్కతిక సంస్థల ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేమన తన జీవిత సారాన్ని కాచి వడబోసి ,వైరాగ్యంలో జీవిత సత్యాన్ని తన మాటల ద్వారా ప్రజల్లో చైతన్య దీప్తి వెలిగించిన మహావ్యక్తి అని తెలిపారు. సమాజ హితాన్ని కోరేదే నిజమైన సాహిత్యమని విశ్వసించిన సంఘ సంస్కర్త వేమన అని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపటానికి సాహిత్య సజన చేసినట్లు తెలిపారు. వేమన ఆట వెలది ఛందంలో పద్యాలు రచించినట్లు తెలిపారు. మొదటి రెండు పాదాల్లో నీతిని బోధించి మూడవ పాదంలో దానికి తగిన సామ్యం చూపించి విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటంతో ముగింపు ఇచ్చారన్నారు. వేమన జయంతి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 19 న ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించడం శుభ పరిణామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేక సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకష్ణ, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం, కన్వీనర్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, మర్రి మాల్యాద్రిరావు ,ఎన్. కష్ణ ,కీర్తి వెంకయ్య, ఎం.జాకబ్,పువ్వాడ వెంకటేశ్వర్లు, కస్తూరి శ్రీనివాసరావు ,బొడు ్డపల్లి శ్రీరామచంద్రమూర్తి, అవ్వారి వెంక టేశ్వర్లు ,రెంటాల మురళి రాధాకష్ణమూర్తి పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో...

వేమన స్ఫూర్తిని నేటి తరాలకు అందించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వెదుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేమన జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన 400 సంవత్సరాల క్రితమే జీవన సారాన్ని తన పద్యాల ద్వారా చాటి చెప్పారన్నారు. అనంతరం వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రత్నకళ, ఉపాధ్యాయులు షేక్ బాషా, నక్కల రాంబాబు, సంధ్యారాణి, జెవివి నాయకులు సుబాని మణికంఠ, శ్రీనాథ్,వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.



వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

# ముగిసిన చెడుగుడు పోటీలు

**నాగులుప్పలపాడు** : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని అమ్మనబ్రోలు గ్రామంలో వైసిపి నాయకుడు కాట్రగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు గురువారంతో ముగిశాయి. పురుషుల విభాగంలో నెల్లూరు జిల్లా జట్టు విజయం సాధించగా ప్రకాశం జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. మూడు, నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో పశ్చిమ గోదావరిజిల్లా ,బంగారురాజు పాలెం, చీరాల, గుంటూరు జట్లు నిలిచాయి. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 40వేలు, తృతీయ బహుమతిగా రూ.30 వేలు, నాల్గవ బహుమతిగా రూ. 20 వేలు, ఐదో బహుమతిగా రూ.15 వేలు, ఆరవ బహుమతిగా రూ.10 వేల నగదు అందజేశారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**రేపల్లె** : విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో తహశీల్దారు, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. నెలల తరబడి విద్యుత్ బిల్లులు చెల్లించక పోవడంతో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. బిల్లులు చెల్లించాలని నోటీసులు జారీ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు విద్యుత్ శాఖ ఎఇ ఏడుకొండలు తెలిపారు.

# తహశీల్దారు కార్యాలయం వద్ద రైతుల ధర్నా

**ప్రజాశక్తి-త్రిపురాంతకం**

తమ భూమలు తమకే చెందాలని కోరుతూ మండల పరిధిలోని ముక్తుంపురం గ్రామస్తులు రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ముక్తుంపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1, 2 3 5/2 6/1 6/3 12/1 12/3 13/ 3 18 30/1 31/2 32/2 మరియు 34 సర్వే నంబర్లలోని 343 ఎకరాల ప్రభుత్వ భూమిలో గతంలో పని చేసిన మండల రెవెన్యూ అధికారి నడిగడ్డ గ్రామానికి చెందిన కొందరికి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఆ పట్టాలను రద్దు చేసి అదే గ్రామానికి చెందిన 99 మంది ఎస్‌సిలు, 8 మంది ఎస్‌టిలు, 120 మంది బిసిలు, ఇద్దరు ఒసిలకు కలిపి మొత్తం 232 మంది పేదలకు 2006 సంవత్సరంలో 143.88 ఎకాల భూమికి రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే ఆ భూములు తమవంటే తమవి అంటూ ఇరు గ్రూపుల వారు హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఇరుగ్రూపుల వాదనలు విన్న హైకోర్టు ఆ భూములపై ఎవరు హక్కులు కలిగి ఉన్నారో విచారించి నివేదికలు సమర్పించాలని జిల్లాకలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. దీంతో కలెక్టర్ ఆభూములపై ఎవరికి హక్కులు ఉన్నాయో విచారించి నివేదికలు సమర్పించాలని త్రిపురాంతకం తహశీల్దారు విడుదల కిరణ్‌ను ఆదేశించినట్లు తెలిపారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తహశీల్దారు కిరణ్ ఆ భూములపై ఎవరికీ ఎలాంటి హక్కులు ఉన్నాయో సంబంధిత పత్రాలు సమర్పించాలని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా బాధితులు తహశీల్దారును కలిసి తమ వద్ద ఉన్న పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ విషయం గురించి తహశీల్దారును వివరణ కోరగా ముక్తుం పురం రెవెన్యూ పరిధిలోని పై సర్వే నెంబర్ల పై హై కోర్టు ఉత్తర్వుల మేరకు విచారం చేపట్టినట్లు తెలిపారు. బాధితులు సమర్పించిన ఆధారాలను ప్రకారం హైకోర్టుకు నివేదికలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న రైతులు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**ప్రజాశక్తి-పొదిలి**

రిక్షాను కారు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన పొదిలి పట్టణం దర్శి రోడ్‌లో గురువారం చోటు చేసుకుంది. నరసరావుపేట నుంచి కనిగిరి వస్తున్న కారు రిక్షాను ఢీకొంది. దీంతో రిక్షాపై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి.

## సిసిరోడ్ల నిర్మాణం పరిశీలన

**ప్రజాశక్తి-ముండ్లమూరు**

ఆధునిక టెక్నాలజీతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు వైసిపి నాయకుడు, మాజీ ఆర్మీ ఉద్యోగి నెమలదిన్నె సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పోలవరం గ్రామంలో పిడిఎఫ్ టెక్నాలజీతో జిసిఎంపి గ్రాంటు నుంచి రూ. 20లక్షలతో 437 మీటర్ల సిసి రోడ్లను బిసి కాలనీలో రెండు, మెయిన్ బజారులో రెండు రోడ్లను ఆధునిక టెక్నాలజీతో శరవేగంగా నిర్మాణం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గడప గపపకూ కార్యక్రమంలో గ్రామస్తులు సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అందులో భాగంగా హైదరాబాదు నుంచి యంత్రాలను తీసుకొచ్చి పిడిఎఫ్ టెక్నాలజీతో రోడ్లను పూర్తి చేసినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తయిన రోడ్లను గ్రామ సర్పంచి నంబూరు లీలమ్మ ఏసయ్య ,వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, గ్రామస్తులు గురువారం పరిశీలించారు.

## టిడిపి నాయకుడు యాసంగి మృతి

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

మండల పరిధిలోని చింతమోటు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు యాసంగి అక్కయ్య చౌదరి(72) గురు వారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. అక్కయ్య చౌదరి మృతి పట్ల మాజీ మంత్రి, టిడిపి పొలిటీబ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ,రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, టిడిపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

అక్కయ్య చౌదరి(ఫైల్)

కొవ్వొత్తుల ప్రదర్శనలో ఎల్ఐసి ఉద్యోగులు

## కొవ్వొత్తులతో ప్రదర్శన

**అద్దంకి** : ఇన్సూరెన్స్ రంగం జాతీయకరణ దినోత్సవ సందర్భంగా స్థానిక ఎల్‌ఐసి బ్రాంచి కార్యాలయంలో కొవ్వొత్తులతో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ రామకోటమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఎల్‌ఐసి సంస్థను ప్రైవేటీకరణ చేయడం ద్వారా కోట్లాదిమంది ఖాతా దారులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. పాలసీ ప్రీమియంపై అదనపు భారంగా ఉన్న జిఎస్‌టిని తొలగిం చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ చక్రవర్తి, ఎబిఎస్‌ఎస్‌కె మస్తాన్, యూనియన్ నాయకులు రవికుమార్ల, నాగేశ్వరరావు, కష్ణమోహన్, అమర్‌నాథ్, పద్మజ పాల్గొన్నారు.

## బొడ్డువారిపాలెంలో 'పొలంబడి'

**సంతనూతలపాడు రూరల్** : పొలంబడి కార్యక్రమాన్ని ప్రతివారం క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎఒ పి. పావని తెలిపారు. మండల పరిధిలోని బొడ్డువారి పాలెంలో గురువారం న్విహించిన పొలంబడి కార్యక్రమాన్ని ఎఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎలు డి. సుప్రజ, ఎ.కోటేశ్వరరావు , టి. వెంకటరాజ, రైతులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## బహుమతులు అందజేత

**పంగులూరు :** టిడిపి వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు వర్ధంతి సందర్భంగా పరిధిలోని నూజిళ్ల పల్లి గ్రామంలో ఒంగోలు జాతి నాటు ఎడ్లకు పోల్ రాధా పోటీలు బుధవారం రాత్రి నిర్వహించారు. టిడిపి నాయకుడు గొట్టిపాటి కాజా స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను వడ్డవల్లి వీరనారాయణ ప్రారంభించారు. ఈ పోటీల్లో పి. కొత్తపాలెం గ్రామానికి చెందిన కావూరి వెంకటేశ్వర రెడ్డి ఎడ్ల జత ,5320 అడుగులు లాగి ప్రథమ బహుమతిగా రూ. 25,116 నగదు బహుమతిని సాధించాయి. పలనాడు జిల్లాకు చెందిన ముద్దబోయిన నాగశాంతి ఎడ్ల జత 5306.9 అడుగులు లాగి ద్వితీయ బహుమతిగా రూ.15,116 నగదును కైవసం చేసుకున్నాయి. కష్ణా జిల్లాకు చెందిన తుమ్మల కోటయ్య ఎడ్ల జత 4942.10 అడుగులు లాగి తృతీయ బహుమతిగా 10,116, కొత్తపాలెంకు చెందిన మున్నం రుద్ర మహేశ్వర్ రెడ్డి ఎడ్ల జత 4940 అడుగులు లాగి నాల్గవ బహుమతిగా రూ.5,000 నగదు బహుమతిని సాధించాయి. బోయిన వారిపాలెంకు చెందిన వెంకట శివానంద్ ఎడ్ల జత 4,560 అడుగు లాగి ఐదో బహుమతిగా రూ.3,000 నగదును సొంతం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, టిడిపి మహిళా మండల అధ్యక్షురాలు గొట్టిపాటి వెంకటరత్నకుమారి, టిడిపి నూజిలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిరంజన్ రావు, ఉపాధ్యక్షులు పోతురాజు, బూత్ కన్వీనర్లు మద్దినేని అనిల్ కుమార్, శానం సుబ్బారావు, సదాశివరావు పాల్గొన్నారు.

జీవోనంబర్1 కాపీలను దహనం చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

## జీవో నెం : 1 కాపీలు దహనం

**చెరుకుపల్లి :** బ్రిటిష్ కాలం నాటి నిరంకుశ విధానాలను ప్రభుత్వం విడనాడాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కె.శరత్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య భారతదేశంలో పోరాటాల ద్వారా సాధించుకునే హక్కులను అణిచివేసే ధోరణిలో నేటి ప్రభుత్వం తీసుకువచ్చిన జోవో నెం: 1ని జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీవో పత్రాలను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా కె. శరత్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని జీ నెం: 1ని మన రాష్ట్రంలో తేవడం దారుణని తెలిపారు. జీవో నెం:1ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేకుంటే ప్రజలతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్ష

**పంగులూరు :** ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు చందలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వడ్డేపల్లి వీరనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష రాయడానికి అర్హులని తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ఏడాదికి రూ. 12 వేల చొప్పున ఉపకార వేతనంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. మోడల్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 994 9001428 నంబర్ల ద్వారా వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలకు

# బ్యాంకు రుణాలు అందించాలి : కలెక్టర్

**ప్రజాశక్తి -బాపట్ల జిల్లా**

వ్యవసాయ అనుబంధ రంగాలకు రాబోవు సంవత్సరంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ఆదేశాల మేరకు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని స్పందన సమావేశం హాల్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు బ్యాంకు రుణాలు అందించడానికి జిల్లా స్థాయి టెక్నీకల్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023 ఖరీఫ్ పంటలకు, 2023 -24 సంవత్సరం రబీ పంటలకు బ్యాంకు రుణాలను అందించడానికి జిల్లా స్థాయి టెక్నీకల్ కమిటీ నివేదికను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి పంపనున్నట్లు తెలిపారు. పశువులు పెంపకం యూనిట్ కు రూ.30 వేల నుంచి రూ 35 వేలు,ఆవుల కొనుగోలు

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

యూనిట్ రూ.30 వేల నుంచి రూ.35 వేలు,గొర్రెలు పెంపకం యూనిట్ రూ.35 వేల నుంచి రూ.40 వేలు, మేకల పెంపకం యూనిట్ రూ.35 వేల నుంచి రూ. 40 వేలు, వరి పంటకు రూ.40 నుంచి రూ.45 వేలు శ్రీ వరి సాగుకు రూ.35 వేలు, సాగునీటితో సాగుచేసే పత్తి పంటలకు రూ.45 నుంచి రూ.50వేలు, వర్షాధారంతో సాగుచేసే పత్తి పంట కు రూ.35 నుంచి రూ. 40 వేలు, సాగునీటితో సాగుచేసే వేరుశనగ పంటకు రూ.35 నుంచి రూ.40 వేలు, వర్షాధారంతో పండించే వేరుశనగ పంటకు రూ.30 నుంచి రూ.35 వేలు, మొక్కజొన్న పంటకు రూ. 35 నుంచి రూ.40 వేలు. జొన్న పంటకు రూ.20 నుంచి రూ.22 వేలు, రాగులు మరియు కొర్ర పంటలకు రూ.14 నుంచి రూ.16 వేలు బ్యాంకు రుణంగా ఇచ్చేందుకు ప్రతిపాదనలు కమిటీకి పంపుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న పిఎంఇజిపి పథకం ద్వారా 161 యూనిట్లు, బడుగు వికాసం పథకం ద్వారా 100 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, యూనియన్ బ్యాంక్ ఎల్‌డిఎం కష్ణ నాయక్, కన్వీనర్ టి.కష్ణవేణి, జిడిసిసి బ్యాంకు చీఫ్ మేనేజర్ శివరావు, వ్యవసాయ శాఖ జేడీ అబ్దుల్ సత్తార్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, పశుసంవర్ధక శాఖ జేడీ

## బాధితులకు ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

**ప్రజాశక్తి- అద్దంకి**

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పలువురిని గురువారం పరామర్శించారు. తొలుత మండల పరిధిలోని గోవాడలో అనారోగ్యంతో బాధపడుతున్న జొన్నలగడ్డ శ్యాంబాబును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన రావిపాటి వీరయ్య ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొనుచుండగా ఆయన్ని పరామర్శించారు. షుగర్ వ్యాధి కారణంగా కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న గోవాడ గ్రామానికి చెందిన మాకినేని ఏడుకొండలును పరామర్శించి అతని ఆరోగ్య విషయమై వాకబు చేశారు. అనంతరం బల్లికురవ మండలం సూరేపల్లి గ్రామంలో రావులపల్లి ఆంజనేయులు దశదిన కర్మలో పాల్గొని ఆంజనేయులు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను

భాదితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పరామర్శించారు. సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామ మాజీ సర్పంచి గంధం సుజనమ్మ కుమారుడు గంధం రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న జడ్‌పి సిఇఒ జాలిరెడ్డి

## ఆరోగ్య కేంద్రంలో పరిశీలన

**చిన్నగంజాం :** మండల పరిధిలోని సంతరావూరు గ్రామంలో జిల్లా పరిషత్ సిఇఒ జాలి రెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ, ఆర్‌బికె కేంద్రాలను పరిశీలించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో చేపట్టిన అభివద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ పరీక్షలకు పటిష్ట భద్రత : ఎస్‌పి

**ప్రజాశక్తి -బాపట్ల జిల్లా**

కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాకు నియమించబడిన చీఫ్ కోఆర్డినేటర్, చీఫ్ సూపరింటెండెంట్లలో ఎస్‌పి వకుల్ జిందాల్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, బందోబస్తు, భద్రత ఏర్పాట్ల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ బాపట్ల జిల్లా చీరాల సబ్ డివిజన్ పరిధిలోని సెయింటాన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ , చీరాల ఇంజనీరింగ్ కాలేజీ, వైఎ.ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, బిబి.హెచ్ జూనియర్ కాలేజ్, భారతి డిగ్రీ కాలేజ్, విజ్ఞాన భారతి జూనియర్ కాలేజ్, శ్రీ గౌతమి జూనియర్ కాలేజీలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాపట్ల సబ్ డివిజన్ పరిధి లోని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ, బాపట్ల పాలిటెక్నిక్ కాలేజీ, బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, బాపట్ల పబ్లిక్ స్కూల్, ఎస్‌ఎడబ్ల్యుబి జూనియర్ కాలేజ్, బాపట్ల కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాలలో 8,567 మంది కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఎస్‌పి తెలిపారు. ఈ నెల 22న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు పరీక్షా కేంద్రాలలోకి అభ్యర్థులను అనుమతించాలన్నారు.ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అదేవిధంగా అభ్యర్థుల హాలు టిక్కెట్లు, గుర్తింపు కార్డులను తనిఖీ చేసి

మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

పరీక్షా కేంద్రంలోకి పంపాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, కోచింగ్ సెంటర్లు, సెల్ ఫోన్ షాపులు, ఎలక్ట్రానిక్స్ సంబంధమైన దుకాణాలను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్న ఒంటి గంట వరకూ మూయించాలన్నారు. పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల దూరం వకూ నిషిద్ధ ప్రదేశంగా భావించి 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషినల్ ఎస్‌పి పి.మహేష్ , బాపట్ల, చీరాల సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్లు ఎ.శ్రీనివాసరావు , పి.శ్రీకాంత్ , రీజనల్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ రావు, పోలీసు అధికారులు, చీఫ్ ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

### పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పరిశీలన

**వేటపాలెం :** కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షల నిర్వాహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్

వేటపాలెంలో పరీక్షా కేంద్రంలో పరిశీలిస్తున్న అధికారులు

కళాశాలలోని స్ట్రాంగ్‌రూమ్స్, పరీక్ష కేంద్రాలను గురువారం పరిశీలించారు. పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బాపట్ల జిల్లా రీజినల్ పరిధిలో 15 కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాపట్ల రీజియన్ లో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, బాపట్ల ఫార్మసీ కళాశాల, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీతో పాటు మరో 12 డిగ్రీ, జూనియర్ కళాశాలలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష అనంతరం జవాబు పత్రాలను భద్రపరచడానికి సెయింట్ ఆన్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణరావు, అడిషనల్ యస్.పి.మహేష్, చీరాల డిఎస్‌పి పి.శ్రీకాంత్,స్పెషల్ బ్రాంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అళహరి శ్రీనివాసరావు, సిఐలు సోమశేఖర్,మల్లికార్జునరావు, వేటపాలెం ఎస్‌ఐ జి.సురేష్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

### అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నారని

## రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్**

మార్కాపురం డివిజన్లోని అన్ని ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్ వ్యాపారులు రైతులను అన్యాయంగా ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువగా ఎరువులు పురుగుల మందులను విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ రైతుసంఘం మండల కార్యదర్శి గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతుసంఘం ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ దుకాణాదారుల యాజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయ తహశీల్దార్‌కి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మా బాల నాగయ్య, షేక్ నయాబ్ రసూల్, తురకా ఏడుకొండలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్సు

### పల్లె వెలుగు బస్సుల్లో

## ఎక్స్‌ప్రెస్ ఛార్జీల వసూలు దుర్మార్గం

**ప్రజాశక్తి-కనిగిరి**




పల్లె వెలుగు బస్సులో ఎక్స్‌ప్రెస్ అంటూ వసూలు చేసిన ఛార్జి

పల్లె వెలుగుల బస్సులను పండుగ స్పెషల్ పేరుతో నడుపుతూ ఎక్స్‌ప్రెస్ ఛార్జీలు ప్రయాణికుల నుంచి కనిగిరి ఆర్టీసీ సంస్థ వసూలు చేయటం దుర్మార్గమని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడగు వెంకటేవ్వర్లు పేర్కొన్నారు. డిపోలలో ఎటువంటి మౌళిక సౌకర్యాలు కల్పించకుండా ప్రయాణికుల జేబులకు చిల్లులు పెట్టేలా ఛార్జీల భారం మోపటం దారుణమని విమర్శించారు. పొదిలి నుంచి కనిగిరికి రూ.45 టిక్కెట్ వసూలు చేస్తున్నారని అడిగితే డిపో మేనేజర్ ఆదేశాల మేరకు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారన్నారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతం నుంచి సంవత్సరానికి ఒకసారి సొంత గ్రామాలకు వచ్చి వెళ్లే వలస కూలీల శ్రమను ఆర్టీసీ దోపిడి చేయటం దారుణమన్నారు. ఆదాయమే పరమావధిగా ఆర్టీసీ దోపిడి సాగించటం సరికాదని, ఉన్నతాధికారులు చొరవ చూపాలని కోరారు.

## ప్రజా కవి యోగి వేమన

**ప్రజాశక్తి-మార్కాపురం**

ప్రజాకవి యోగి వేమన అని రెడ్డి సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. యోగి వేమన జయంతి వేడుకలు స్థానిక రెడ్డి సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించారు.

**జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో..**

ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు.

# గుడిమెట్ట రైల్వేస్టేషన్‌ను రెగ్యులర్ చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్

**ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్**

రాచర్ల మండలంలోని గుడిమెట్ల రైల్వేస్టేషన్‌ను రెగ్యులర్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్ రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం గిద్దలూరు నియోజకవర్గ సమావేశం గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంఎస్.బేగ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హనీఫ్ మాట్లాడుతూ ఈ స్టేషన్ దాదాపుగా పది గ్రామాల ప్రజలు రాకపోకలకు అనుకూలంగా ఉందని, ఈ గ్రామాలలో దాదాపు 5 వేల మంది భారత సైనికులు నిత్యం ఈ స్టేషన్ నుండి రాకపోకలకు చాలా ఉపయోగకరంగా ఉందన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్

కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.ఆవులయ్య, టి.తిరుపతయ్య, డి.తామస్, మహేష్, ఎంఎస్ బేగ్, దానం పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

**ప్రజాశక్తి-మార్కాపురం**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి ఆలోచనతో 'గడప గడపకూ మన ప్రభుత్వం' అనే కార్యక్రమం ప్రవేశపెట్టారని, అర్హత కలిగిన ఏ ఒక్కరికీ సంక్షేమం అందకుండా పోకూడదని, ఎక్కడ ఎలాంటి పని అవసరమో గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం అనే కార్యక్రమం స్థానిక 7వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు గుంటక చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

### అనధికార లేఅవుట్‌లో

# ప్లాట్లు కొని..మోసపోవద్దు

### ఉడా చైర్మన్ నిరంజన్‌రెడ్డి

**ప్రజాశక్తి-కనిగిరి**

అనధికార లేఅవుట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసి.. మోసపోవద్దని ఉడా చైర్మన్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. అనధికార లేఅవుట్‌లు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సును ఉడా మరియు కనిగిరి మున్సిపల్ ఆధ్వర్యంలో కనిగిరి మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే అన్ని అనుమతులూ తీసుకొన్నాకనే లేఅవుట్‌లు వేయాలని.. లేకుంటే వాటిని తొలగించటంతో పాటు కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, తహశీల్దార్ వి.పుల్లారావు, ఎంపీడీవో మల్లికార్జునరావు, పీవో హిమబిందు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉడా చైర్మన్ నిరంజన్‌రెడ్డి

# శరీర ధారుడ్యానికి క్రీడలు దోహదం

### మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

**ప్రజాశక్తి-సిఎస్.పురం**

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి ఎంతో దోహద పడుతాయని మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కదిరి బాబూరావు అన్నారు. సిఎస్.పురం పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా కేఎస్.రాయల్, ఎస్‌వి.ప్రసాద్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న మెమోరియల్ మెగా క్రికెట్ పోటీలను గురువారం తిలకించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పోటీలలో ప్రథమ బహుమతి రూ.50,116ను మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, ద్వితీయ బహుమతి రూ.30,116ను సిఎస్.పురం యూత్, తతీయ బహుమతి రూ.15,116ను కటికల రమేష్ సమకూర్చారు. ముందుగా కదిరి బాబురావు ఫైనల్ మ్యాచ్ ట్రాస్ వేసి, క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని సిఎస్.పురానికి చెందిన ప్యాంథర్స్ లెవెన్, ద్వితీయ బహుమతిని సీఎస్.పురంకు చెందిన దడ టీం, తతీయ బహుమతిని సీఎస్.పురానికి చెందిన పిఎస్పికె టీమ్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ ప్రతి ఏడాది కేఎస్ రాయల్, ఎస్వీ ప్రసాద్‌ల జ్ఞాపకార్థం వారి మిత్రులు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.డేవిడ్, కోవిలంపాడు, బోయమడుగుల సర్పంచ్‌లు షేక్.బుజ్జి, బొట్లా చిరంజీవి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఇర్లా వీరాంజనేయులు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, జనసేన మండల కన్వీనర్ జానపాటి రాజా, ఎంపిటిసి బత్తుల మాల్యాద్రి పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న కదిరి బాబూరావు

మాట్లాడుతున్న పీడీ శీనారెడ్డి

## ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి: పీడీ

**ప్రజాశక్తి-కొండపి**

మండలంలో జాతీయ ఉపాధి పథకంలో పనులలో కూలీల సంఖ్య పెంచాలని అధికారులకు పీడీ శీనారెడ్డి సూచించారు. గురువారం నాడు మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి మండలంలో 2500 మంది ఉపాధి కూలీల సంఖ్యలో ఉండాలని, దాని కంటే తక్కువ కూలీలలు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధి పనులలో ఎటువంటి అవకతవకలు జరిగిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏపీడీ జి.కాత్యాయిని, ఏపివో మహాలక్ష్మి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## పాకలలో 'పొలం బడి'

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

మండలంలోని పాకల గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు రసాయనిక ఎరువులు ఎక్కువ వాడటం వల్ల తెగుళ్ళ, పురుగులు ఉధతమయ్యే అవకాశం ఉన్నందున అవసరం మేరకే రసాయన ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.వి.శేషారెడ్డి, విఏఏలు పి.సురేష్ బాబు, యం.కిషోర్, సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, బి.భాస్కర్‌రెడ్డి, పి.వసంతకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## వ్యవసాయ పరివర్తన పథకంపై శిక్షణ

**ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్**

మండలంలోని ముండ్లపాడు, బురుజుపల్లి గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ సమీకత సాగునీరు మరియు వ్యవసాయ పరివర్తన పథకంపై శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీనాయక్ మాట్లాడారు. భూగర్భశాఖ ఎపిడి డి.రోశమ్మ భూగర్భ జలం ప్రస్తుత స్థితి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, సార్డ్స్ సంస్థ అధికారులు సిలార్, లక్ష్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**ప్రజాశక్తి-తర్లుపాడు**

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ తర్లుపాడు శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో మండలంలోని మీర్జాపేట గ్రామంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాజాత ప్రదర్శన ద్వారా మ్యాజిక్ షో నిర్వహిస్తూ బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల డిపాజిట్ పథకాలు, రుణ సౌకర్యాలు గురించి వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

**ప్రజాశక్తి-పిసిపల్లి**

రావంత్‌తిరుపాలు

ఒంగోలులోని డిఆర్ఆర్ఎం హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పిసిపల్లి మండలంలోని పెదఅలవలపాడు గ్రామానికి చెందిన విద్యార్థి బి.రావంత్‌తిరుపాలు అండర్-17 బాలుర జంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కరుణకుమారి తెలిపారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన విద్యార్థిని వ్యాయామ ఉపాధ్యాయులు టి.కోటేశ్వరరావు, పేరెంట్స్ కమిటి చైర్మన్ చెన్నుపాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే స్వామి

## అరవింద్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాశక్తి-టంగుటూరు**

స్థానిక చెల్లెమ్మ తోటకు చెందిన రావూరి అరవింద్ (36) గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మతి చెందాడు. సమాచారం అందుకున్న కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గురువారం చెల్లెమ్మ తోటలోని అరవింద్ నివాసానికి విచ్చేసి.. భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే స్వామి అరవింద్ మతికి కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రావూరి అరవింద్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే స్వామి పరామర్శించారు. అరవింద్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్వామి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, కామని నాగశ్రీను, నాయకులు కామని శ్రీను, కసుకుర్తి భాస్కర్, జక్కుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### వేణుగోపాల్ కుటుంబసభ్యులకు పరామర్శ

**కొండపి:** కొండపిలో టిడిపి కార్యకర్త దేపూరి వేణుగోపాల్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం నాడు వేణుగోపాల్ దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి పాల్గొని వేణుగోఫాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళుర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యనమర్థిని మల్లిఖార్జున, సుబ్బారావు, మస్తాన్, కళ్యాణ్ పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపల్ రమణారెడ్డి

## ఘనంగా యోగి వేమన జయంతి

**ప్రజాశక్తి-కనిగిరి**

కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగి వేమన జీవితంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి.. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.రమణారెడ్డి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె సురేష్‌రెడ్డి, అధ్యాపకులు పి.రమణ, బి.రవీంద్ర, డి.గురవయ్య, బి.పద్మజ, ఎ.హనుమంతరావు, కె.సురేష్, వి.రామరాజు పాల్గొన్నారు.

**పెద్దారవీడు:** స్థానిక శాఖా గ్రంథాలయంలో వేమన జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు డివి.సుబ్బారెడ్డి వేమన జీవిత చరిత్రను వివరించారు.

**కొండపి:** కొండపి గ్రంథాలయంలో యోగి వేమన జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు ఆద్వర్యంలో యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

## 22న వాసవి సదన్‌లో సమావేశం

**ప్రజాశక్తి-కనిగిరి**

ఈ నెల 22న పట్టణంలోని శ్రీవాసవీ కళ్యాణసదన్, దేవ స్థాన పున:నిర్మాణం కోసం వాసవీ కళ్యాణ సదన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు గురువారం తెలియజేశారు. కనిగిరి ఆర్యవైశ్య ప్రముఖులు, ఉభయ దాతలు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు.

# సంక్రాంతికి ఆర్టీసీకి రెండింతల లాభం

ఆర్ఎం సుధాకర్‌రావు

**ప్రజాశక్తి-పొదిలి**

ఈ ఏడాది సంక్రాంతికి ఆర్టీసీకి రెండింతల లాభం వచ్చిందని ప్రకాశం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుధాకర్ రావు అన్నారు. గురువారం ఆయన పొదిలి ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా డిపోలోని ప్రయాణీలకులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీలో ప్రయాణించిన ప్రయాణికుల వల్లే సంస్థలకు లాభం ఆశాజనకంగా ఉందన్నారు. ఈ లాభాలకు కారణమైన ప్రయాణికులందరికీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. త్వరలో పొదిలి ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. పొదిలి ఆర్టీసీ బస్టాండ్‌లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నా దష్టికి తీసుకురావాలని ఆయన ప్రయాణీకులకు తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తన్న ఆర్ఎం సుధాకర్‌రావు

కార్యక్రమంలో డిపో మేనేజర్ సుందరరావు, ట్రాఫిక్ సీఐ ధనలక్ష్మి, ఎస్.టి.ఐ ధనమ్మ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల తనిఖీ

**ప్రజాశక్తి-పెద్దారవీడు**

మండలంలోని సుంకేసుల గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పనులను ఎపిఒ సాంబశివయ్య గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో సమావేశమై కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పనులను చేయాలని కూలీలకు సూచించారు. కనీస వేతనం రూ.257 రావాలంటే ప్రభుత్వం ఇచ్చిన కొలతలు అనుసరించి కనీసం నాలుగు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో

గంటలు పని చేయాల్సి ఉంటుందన్నారు. అలా చేసిన పనులకు వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని, కనుక ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుడ్డెపోగు రమేష్, ఫీల్డ్‌అసిస్టెంట్ సానికొమ్ము మల్లారెడ్డి, సీనియర్ మేటు ప్రసాదు, కూలీలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇంటిస్థలం ఇవ్వాలి

ఎంపిపి గంగసాని లక్ష్మి

**ప్రజాశక్తి-పామూరు**

అర్జీ పెట్టుకున్న ప్రతి పేదవాడికీ ఇంటి స్థలం ఇచ్చి.. జగనన్నకాలనీ నిర్మించాలని ఎంపిపి గంగసాని లక్ష్మి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశం ఎంపిపి గంగసాని లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ఉన్నాయని.. గ్రామాలలో మెడికల్ క్యాంపు పెట్టి వైద్యసేవలు అందించాలన్నారు. స్థానిక ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్, షేక్ రషీద్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు విపరీతంగా పెరిగారని.. శ్మశాన స్థలం కేటాయించి హద్దులు ఏర్పాటుచేయాలని తహశీల్దారును కోరారు. నేషనల్ హైవే రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం తాత్కాలికంగా అందిస్తున్నారని, విలువ కలిగిన భూములకు తక్కువ రేటు ఇస్తున్నారని మార్కెటు రేటు ప్రకారం ఇవ్వాలని తహశీల్దారు బిఎల్‌వి.ప్రసాద్‌ను

మాట్లాడుతున్న ఎంపిపి గంగసాని లక్ష్మి

కోరారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ పట్టణంలో వెంచర్లు వేసినవారు ప్రభుత్వానికి సొమ్ము చెల్లించకుండా ప్లాట్లు వేసి అమ్ముకోవడం సరైంది కాదని, ఇప్పటికి రూ.39 కోట్ల బకాయిలు అక్రమ వెంచర్లు వేసిన రియల్‌ఎస్టేట్ వారు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. డంపింగ్ యార్డుకు స్థలం కేటాయిస్తామని, శ్మశానం హద్దులు నెల లోపు పూర్తి చేయిస్తామని పంచాయతీ ఉపాధ్యక్షులు యాదాల వెంకటసాయి చెప్పారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి చప్పిడి సుబ్బయ్య, ఎంపిడిఒ శ్రీనివాసులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మేయర్ సుజాత

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

ప్రజలు వారి చుట్టు ప్రక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగర మేయర్ గంగాడ సుజాత కోరారు. నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపధ్యంలో గురువారం 18వ డివిజన్ మధర్ థెరిస్సా కాలనీలో ఆమె పర్యటించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేశారు. ఇళ్లలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని,



ఒంగోలు, మదర్‌థెరిస్సా కాలనీవాసులతో మాట్లాడుతున్న మేయర్ సుజాత

చుట్టుపక్కల మురుగు నీరు నిల్వ ఉండకూడదని చెప్పారు. ప్రతిరోజూ కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఇళ్ల మధ్య నిలిచిన నీటిని తక్షణమే బయటకు పంపాలని సూచించారు. 18వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

## పాఠశాలకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి-పొదిలి**

దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

నరసరావుపేటలోని అంధుల పాఠశాల బ్రాయిడ్ స్కూల్లో 50 మంది చూపు లేని చిన్నారులకు పండు చికెన్ అధినేత వరికుంట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోదరులు నిరంజన్ కుమార్, పవన్‌కుమార్ బెడ్ షీట్లు, స్వీట్లు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరికుంట్ల నిరంజన్‌కుమార్, వరికుంట్ల పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## సచివాలయ మండల కన్వీనర్లు నియామకం

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

ఒంగోలు నియోజకవర్గంలోని జగనన్న సచివాలయ మండల కన్వీనర్లును ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నియమించారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఒంగోలు నగరానికి సంబంధించి ముగ్గురు కన్వీనర్లును ఏర్పాటు చేశారు. ఒంగోలు అర్బన్ క్లస్టర్-1 లో ఒకటో డివిజన్ నుంచి 16వ డివిజన్‌ల వరకు కన్వీనర్‌గా సయ్యద్ జలీల్, ఒంగోలు అర్బన్ క్లస్టర్-2లో 17వ డివిజన్ నుంచి 32వ డివిజన్ వరకు కన్వీనర్‌గా కొమ్మూరి రవిచంద్ర, ఒంగోలు అర్బన్ క్లస్టర్ -3లో 33వ డివిజన్ నుంచి 50వ డివిజన్ వరకు కన్వీనర్‌గా గంటా రామానాయుడు, కొత్తపట్నం మండల సచివాలయాల కన్వీనర్‌గా ఆళ్ల రవీంద్రరెడ్డి, ఒంగోలు రూరల్ మండల సచివాలయాల కన్వీనర్‌గా కె సోమశేఖర్‌ను నియమించారు. వీరు వారికి నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని బాలినేని ఆదేశించారు.



ఎస్ఐ పి.మహేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## వెలిగండ్ల ఎస్ఐగా మహేష్‌కుమార్

**ప్రజాశక్తి-వెలిగండ్ల**

వెలిగండ్ల ఎస్ఐగా పి.మహేష్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ విశ్వనాథరెడ్డి నెల్లూరు జిల్లాకు బదిలీ కాగా, ఈయన ఒంగోలు నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జూదాలు గానీ, అసాంఘిక కార్యక్రమాలకు గానీ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వెలిగండ్ల వైసీపీ నాయకులు ఎస్ఐ మహేష్‌కుమార్‌ని కలిసి.. శుభాకాంక్షలు తెలిపారు.

## 'మిట్టపల్లి'కి పదవి పట్ల హర్షం

**ప్రజాశక్తి-మార్కాపురం**

మేడా బద్రినాథ్

పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా ఆర్యవైశ్య సంఘ నాయకులు మిట్టపల్లి రమేష్ నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు, 'ఎపిఎంఎస్ఎంఇ' కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రినాథ్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా నిరు పేదలైన ఆర్యవైశ్యులకు అనేక రకాలుగా ఆర్థిక సహకారం అందిస్తున్నారన్నారు.

## రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ అధ్యక్షులుగా రామకృష్ణారెడ్డి

**ప్రజాశక్తి-బేస్తవారిపేట**

రామకృష్ణారెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ అధ్యక్షులుగా ప్రకాశం జిల్లా బేస్తవారిపేటకు చెందిన డాక్టర్ కామిరెడ్డి రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వెటరినరీ కౌన్సిల్ ఎన్నికలలో డాక్టర్ రామకృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత పశు వైద్యమండలి మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలోని అన్ని పశు వైద్యశాలల్లో పట్టభద్రులైన పశువైద్యుల ద్వారా నాణ్యమైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# అభివృద్ధికి దూరంగా ఆర్‌టిసి బస్టాండ్

- కుప్పలు కుప్పలుగా వ్యర్థాలు
- దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలు
- ప్రయాణికుల అవస్థలు

**ప్రజాశక్తి-బాపట్ల రూరల్**

బాపట్ల కొత్త బస్టాండ్ అభివద్ధికి ఆమడ దూరంలో ఉంది. బస్టాండ్ స్థలం అద్దెల రూపంలో కొంత భాగం ప్రయివేటు చేతుల్లో ఉంది. ప్లాట్ ఫారాలు ద్విచక్ర వాహనాలతో నిండి పార్కింగ్ ప్రదేశంలా మారింది. బస్టాండ్ ఆవరణలో మొత్తం 7 ప్లాట్ ఫారాలు ఉన్నాయి. అయితే మూడు ప్లాట్ ఫారాల్లోనే బస్సుల రాకపోకలు సాగిస్తున్నాయి. ఓ ప్లాట్ ఫారాన్ని లాగేజి కోసం వినియోగిస్తున్నారు. మరో 3 ప్లాట్ ఫారాలు బస్సులు ఆగే ప్రాంతం పార్కింగ్ స్టాండ్‌లా మారింది. డిపో మేనేజర్ నుంచి బాపట్ల రీజనల్ మేనేజర్ కార్యాలయాలు కొత్త బస్టాండ్ భవన సముదాయంలోనే ఉన్నాయి.బాపట్ల జిల్లాలోని నాలుగు డిపోల పర్యవేక్షణాధికారి కార్యాలయం ఇక్కడే ఉంది. కొత్త బస్టాండ్ నూతన జిల్లా ఏర్పడక ముందు ఎలా ఉందో ఇప్పుడు అలాగే ఉంది. బాపట్ల జిల్లా ఏర్పడి 9 నెలలు గడిచినప్పటికీ ఆర్‌టిసి బస్టాండ్ అభివద్ధికి నోచలేదు. బస్టాండ్ ప్రాంతంలోని ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగాయి. నిత్యం ప్రయాణికులు తిరిగాడే బస్టాండ్ ఆవరణలో విష పురుగులు సంచరిస్తున్నా పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. వ్యర్థాలను అక్కడే దగ్ధం చేస్తున్నారు. మందు బాబులకు కూడా బస్టాండ్ ఆవరణ అడ్డాగా మారింది. బస్టాండ్ ఆవరణలోని ఖాళీ స్థలంలో ఖాళీ మద్యం బాటిళ్ళు, డిస్పోజల్ గ్లాసులు గుట్టలుగా పడి ఉన్నాయి. బాపట్ల డిపో నుంచి మొత్తం 48 సర్వీసులు రాకపోకలు సాగిస్తున్నాయి. అందులో 16 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉన్నాయి. హైదరాబాద్ 2, విశాఖపట్నం 1,శ్రీశైలానికి ఇక్కడ నుంచి బస్‌సర్వీసులు ఉన్నాయి. నిత్యం వేలాది మంది ప్రయాణించే బస్టాండ్ అభివద్ధిపై అధికారులు దష్టి సారించాల్సిన అవసరముంది.

బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ చేసిన వాహనాలు

బస్టాండ్ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**ప్రజాశక్తి- రేపల్లె**

మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి రేపల్లె ఏరియా కార్యదర్శి పి.నాగాంజనేయులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్టు, పర్మినెంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సిపిఐ ఆధ్వర్యంలో కమిషనర్ విజయ సారధికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లోనున్న పిఎఫ్ ఖాతాలను సవరించి రుణాలను మంజూరు చేయాలని ఆయన కోరారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రతి ఆదివారం, పర్మినెంట్ కార్మికులకు ప్రతి నెల రెండవ శనివారం సెలవు ఇవ్వాలని కోరారు. స్పందించిన స్పదించిన కమిషనర్ మాట్లాడుతూ సమస్యలను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాగాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్. శ్రీనివాసరావు, ఎం. దుర్గారావు, సత్యవతి, వై. భానుమూర్తి, పి. శివయ్య, చిరంజీవి, వై. దుర్గమ్మ, తుపాకుల కుమారి, యం. లక్ష్మి, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

## ట్రాఫిక్‌కు అంతరాయం

**ప్రజాశక్తి అద్దంకి**

అద్దంకి పట్టణంలో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. మెయిన్ రోడ్‌లోని వివిధ దుకాణాల ముందు తోపుడు బండ్ల పెట్టుకొనేందుకు బాడుగలకు ఇవ్వడమే అందుకు ప్రధాన కారణమని పట్టణ ప్రజా సంఘాల నాయకుడు త్రిమూర్తులు తెలిపారు. పాత బస్టాండ్ సమీపంలోని ఎస్‌బిఐ కాలనీ రోడ్డు ఎదురుగా భారీ వాహనం మరమ్మతులకు గురికావడంతో అద్దంకి వైపు నుంచి మేదరమెట్ల వెళ్లి ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ మున్సిపాలిటీ వారు డివైడర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా టైల్స్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలపారు. పాదచారులు నడిచేందుకే ఇలా ఏర్పాటు చేస్తే అక్కడ దుకాణదారులు పుట్‌పాత్‌ను తోపుడుబండ్ల వారికి అద్దెలకు ఇచ్చి డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దుకాణ యజమానులకు అవగాహన కల్పించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రహదారిపై నిలిచిన ట్రాఫిక్

## ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఆర్‌డిఒ

**ప్రజాశక్తి- రేపల్లె**

సచివాలయ సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారథి తెలిపారు. మండల పరిధిలోని ఉప్పూడి సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుతున్నాయా లేదా అని ఆరాతీశారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ,రైతులు, విద్యార్థులు సచివాలయానికి వచ్చి తమకు కావలసిన ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలను సచివాలయం చుట్టూ తిప్పుకోవద్దని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించి సమయానికి కార్యాలయానికి రావాలని ఆదేశించారు. ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు సచివాలయ సిబ్బంది చేపడితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం పలు రికార్డులు, సిబ్బంది హాజరును తనిఖీలు చేశారు. అనంతరం నిర్మాణంలో నున్న రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ వెల్నెస్ భవనాలను పరిశీలించి వాటి నిర్మాణాలు సత్వరమే పూర్తి అవ్వాలని ఆదేశించారు.భూముల రీసర్వేకు అందరూ సహకరించాలని తెలిపారు. రైతులు తాము పండిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

శొంఠి రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఆంధ్ర జాతిరత్నం శొంఠి రామ్మూర్తి

**ప్రజాశక్తి-బాపట్ల రూరల్**

ఆంధ్రుల ప్రతిభా పాట వాలకు అంతర్జాతీయ స్థాయిలో అద్దం పట్టిన తేజోమయుడు,ఆంధ్రజాతి రత్నం శొంఠి రామ్మూర్తి అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి సాయిబాబు అన్నారు. శొంఠి రామ్మూర్తి 59వ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాయిబాబు మాట్లాడుతూ బిటిష్ వారి హయాంలో బొంబాయి గవర్నర్‌గా, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన తొలి భారతీయుడు శొంఠిరామ్మూర్తి అని తెలిపారు. ఆంధ్రజాతి గౌరవ ప్రతిష్టలను ఖండాంతరాలకు విస్తరి ంపజేసిన ఘనత శొంఠి రామ్మూర్తికే దక్కుతుందని తెలిపారు. 1912లో ఉమ్మడి ఐసిఎస్ పరీక్షలో ద్వితీయ స్థానాన్ని సాధించి తెలుగువారి సత్తాను చాటినట్లు తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వం రామ్మూర్తికి నైట్ కమాండర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదును ప్రదానం చేసినట్లు తెలిపారు. 1945 జూలై 16న మద్రాసు రాష్ట్ర గవర్నర్ సలహాదారు హోదాలో శొంఠి రామ్మూర్తి బాపట్లలో వ్యవసాయ కళాశాలకు ప్రారంభోత్సవం చేసినట్లు తెలి పారు. రామ్మూర్తి వ్యవసాయ రంగ అభివద్ధికి ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ సాయిబాబు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఇఒ

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**బాపట్ల రూరల్ :** ప్రభుత్వ పాఠశాలలో ఇక నుంచి మెనూలో విద్యార్థులు కోరిన విధంగా భోజనం అందిస్తున్నట్లు ఎంఇఒ ఎస్.నిరంజన్ తెలిపారు. బాపట్లలోని ఎవివి హైస్కూల్ విద్యార్థులకు సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గురువారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మెనూలో రెండు ఇచ్చి ఒకటి విద్యార్థులు కోరుకొనే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దీంతో విద్యార్థులకు రొటీన్ ఆహార పదార్థాలు తినే అవకాశం లేకుండా వెరైటీగా తినవచ్చునని తెలిపారు.కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం.సత్యవతి, పాల్గొన్నారు.

## నేడు రైతు సంఘం కార్యకర్తల సమావేశం

**ఇంకొల్లు రూరల్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల కార్యకర్తల విస్తృత సమావేశం ఇంకొల్లులోని మాదాల అంజయ్య బిల్డింగ్‌లో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా 500 రైతు సంఘాల పిలుపు మేరకు రిపబ్లిక్ డే రోజు జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు, పంట నష్టపరిహారం గురించి సమావేశంలో చర్చించునున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం కార్యకర్తలు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## ఉపాధి పనులు పరిశీలన

**యర్రగొండపాలెం :** మండల పరిధిలోని చెన్నరాయనిపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఎంపిడిఒ రంగ సుబ్బారాయుడు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూలీల హాజరును పరిశీలించారు. ఉపాధి పనులకు వచ్చిన వారికి మాత్రమే హాజరు వేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

అచ్చెన్నాయుడుతో దోర్నాల మండల టిడిపి నాయకులు

## అచ్చెన్నాయుడుని కలిసిన నాయకులు

**పెద్ద దోర్నాల :** టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడును విజయవాడలోని పార్టీ కార్యాలయంలో దోర్నాల మండల టిడిపి నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు యర్రగొండపాలెం నియోజక వర్గంలో టిడిపి పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రులు అయ్యన్నపాత్రుడు. పత్తిపాటి పుల్లారావు, బీద రవిచంద్రను కలిశారు. అచ్చెన్నాయుడిని కలిసిన వారిలో ఈదర మల్లయ్య, నాగేంద్రబాబు, పవన్ కుమార్ నాని. వీరనారాయణ తదితరులు ఉన్నారు.

### సంక్షేమ పథకాలు

# అర్హులందరికీ అందేలా చర్యలు

**జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ**

**ప్రజాశక్తి-చీమకుర్తి**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు ప్రయత్నించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానికంగా వివిధ వార్డులలో జరిగిన గడపగడపకూ.. కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాదరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే మొదటిస్థానంలో రాష్ట్రం ఉందన్నారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి నిప్పట్లపాడు ఎంపిటిసి చిన్నపురెడ్డి వెంకటరెడ్డి నివాసంలో తేనీటిని సేవించారు. తహశీల్దార్ కార్యాలయం సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే వేమా యల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కె శేఖరరెడ్డి, యూత్ అధ్యక్షులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ ఎస్‌కెఫజులుల్లా, కౌన్సిలర్లు ఏ ప్రమీలా, శేషాద్రీ, అయ్యపురెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

టిజెఆర్ సుధాకర్, బూచేపల్లి వెంకాయమ్మకు స్వాగతం పలుకుతున్న నాయకులు

# అర్థాంతరంగా రాయల్ హైస్కూల్ మూత

**- పిల్లల భవిష్యత్‌పై తల్లిదండ్రుల ఆందోళన**

**- విద్యావనరుల కేంద్రం వద్ద ధర్నా**

**ప్రజాశక్తి-గిద్దలూరు**

గిద్దలూరులోని రాయల్ హైస్కూల్ యాజమాన్యం తాము పాఠశాలను నడపలేమని అర్థాంతరంగా మూసేస్తున్నామని గురువారం ప్రకటించింది. దీంతో విద్యార్థుల భవిష్యత్‌పై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల చదువుకు ఇబ్బందులు రాకుండా చూడాలని తల్లిదండ్రులు గురువారం మండల విద్యావనరుల కేంద్రం వద్ద గురువారం ధర్నా చేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరం మొదలైనప్పటి నుంచి 186 మంది విద్యార్థులు స్కూల్లో చేర్చుకున్నారని, నేడు యాజమాన్యం లోపాల కారణంగా ఒక్కసారిగా స్కూల్ మూసేసి.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత అకడమిక్ విద్యాసంవత్సరంలో 16 మంది పదోతరగతి విద్యార్థులు ఈ స్కూల్‌లో చదువుతున్నారని, వారి భవిష్యత్తు ఏమిటని మండల విద్యాశాఖాధికారి నరసింహారావు ఎదుట వాపోయారు. స్పందించిన ఎంఇఒ స్కూల్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన తల్లిదండ్రులతో మాట్లాడుతూ స్కూల్ తెరవకపోతే వారి పాఠశాల అనుమతిని రద్దు చేస్తామరని, విద్యార్థులను భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేస్తామని చెప్పారు.

## మండల పరిషత్‌లో అవినీతిపై విచారణ

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు**

నాగులప్పలపాడు మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన అవినీతి జరిగినట్లు జిల్లా కలెక్టరుకు పిర్యాదు చేయడంతో కలెక్టరు ఆదేశాలమేరకు గురువారం డిప్యూటి సిఇఓ హనుమంతరావు విచారణ చేపట్టారు. మండలపరిషత్ నిదులు గతంలో ఇన్ చార్జిగా చేసిన ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ తమసొంత ఖాతాలకు జమ చేసుకున్నారు. అదేవిదంగా గతంలో జరిగిన స్ధానిక సంస్ధలకు సంబదించి నిదులు కూడా ప్రక్కదారిపట్టాయని తదితర అంశాలపై పిర్యాదులో పేర్కొన్నారు. తదితర అంశాలపై డిప్యూటి సిఇఓ పూర్తిస్ధాయిలో విచారణ చేసారు తదుపరి నివేదికను కలెక్టరుకు, పైఅధికారులకు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎవివి కుమారి, సూపరింటెండెంట్ కల్పన పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

## ఆటలలో నైపుణ్యం పెంచుకోవాలి

**డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

**ప్రజాశక్తి-పామూరు**

ఆటలలో క్రీడాకారులు నైపుణ్యత పెంచుకోవాలని కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఎన్‌టిఆర్ క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన వారికి ఉగ్ర నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్‌పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, షేక్ రహంతుల్లా, ఎం రమణయ్య, దేవవరపు మాల్యాద్రి, ఎన్ సాంబయ్య, వీరబాబు, రఫీ, అడుసుమల్లి సుబ్బారావు, మోషే, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రైమాసిక టాక్స్‌ను ఉపసంహరించుకోవాలి

**'రోడ్ ట్రాన్స్‌పోర్టు' జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు**

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన త్రైమాసిక టాక్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలు అద్దంకి బస్టాండ్ నందు ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం గురువారం జరిగింది .ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగం మీద పెను భారం మోపిందని, త్రైమాసిక టాక్స్ పేరుతోటి 30% పెంపుదల రాష్ట్ర ప్రభుత్వం పెంచిందన్నారు. పెంచిన త్రైమాసిక టాక్స్ను ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా రవాణారంగం ఆధ్వర్యంలో ఉద్యమించాలని ఆటో వర్కర్స్ కి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి తంబి శ్రీనివాసులు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం. శ్యాంబాబు. యస్కె.బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంటెనపల్లి శ్రీనివాసులు